తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి    వికారాబాద్

శుక్రవారం
7 నవంబర్ 2025



Follow :

- సమాచారం సేకరిస్తున్న రిపోర్టర్‌పై దాడికి యత్నం
- కొందుర్గు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధిత రిపోర్టర్
- రంగారెడ్డి జిల్లా మైనింగ్ అధికారులకు ఫిర్యాదు
- రెవెన్యూ అధికారుల ముందే వాహనాలు తప్పించిన వైనం
- అక్రమాలకు పాల్పడ్డవారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు



# మట్టి దొంగల గుండాగిరీ!



## ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వుకుపోతూ దౌర్జన్యం

**కొందుర్గు (జనంసాక్షి)**


ప్రభుత్వ వనరులను దర్జాగా కొల్లగొడుతు రోజురోజుకూ మట్టి దొంగలు రెచ్చిపోతున్నారు... తమ అక్రమ వ్యాపారానికి అడ్డుగా వస్తే ఊరుకునేది లేదంటూ బెదిరింపులకు దిగడమే గాక ఒక అడుగు ముందుకేసి దాడి చేసే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు.. అక్రమ మట్టి వ్యాపారంలో అందే వేసిన చేయిగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తూ ప్రశ్నించిన వారిపై తమ పవర్ చూపే ప్రయత్నం చేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సంఘటనే రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం కస్తూర్బా గాంధీ హాస్టల్ దగ్గర గురువారం చోటుచేసుకుంది. కస్తూరిబా గాంధీ హాస్టల్ సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 109 పూర్తిగా ప్రభుత్వ భూమి. అక్రమార్కులు సరిగ్గా ఇదే భూమిని టార్గెట్ గా చేసుకుని మట్టిని దోచుకుంటున్నారు. పట్ట పగలు జెసిబిలు పెట్టి టిప్పర్ల ద్వారా భారీ ఎత్తున మట్టి తరలింపు చేస్తున్నారూ . రాత్రుల్లో అయితే విచ్చలవిడిగా వాహనాలు నడుస్తున్నాయని పెద్ద ఎత్తున ఇటాచిలతో కూడా భారీ శబ్దాలతో వాహనాలు వెళ్తూ ఉంటాయని స్థానికంగా తెలుస్తుంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న రిపోర్టర్లు అక్కడికి చేరుకుని జరుగుతున్న తతంగం విషయంలో కొందుర్గు తహసిల్దార్‌కు ఫోన్ చేసి సమాచారం చేరవేసారు. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారినీ అక్రమంగా మట్టి తరలించే స్థలానికి పంపించారు. సంబంధిత అధికారి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్, జెసిబిని పోలీస్ స్టేషన్‌కి తరలించమని చెప్పగా మట్టి మాఫియా మాత్రం ఏమాత్రం అధికారి మాట వినకుండా టిప్పర్ను తప్పించారు. ఆగ్రహించిన సదరు రెవిన్యూ సిబ్బంది లారీ యజమానిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

**రిపోర్టర్లపై రౌడీయిజం**

ఈ అక్రమ దందా విషయాన్ని తహసిల్దార్ కు సమాచారం చేరవేసినందుకు మట్టి మాఫియాకు చెందిన మాలిక్, సంతోష్‌రెడ్డి అనే వ్యక్తులు రిపోర్టర్లపై తమ రౌడీయిజం చూయించారు. ఒక స్థాయిలో రిపోర్టర్ ని కొట్టడానికి కూడా ప్రయత్నించడదంతో సదరు రిపోర్టర్ కొందుర్గు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.




## సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో
# స్టాక్ ట్రేడింగ్ మోసాలపై అవగాహన కార్యక్రమం



➤ మెయిన్‌లో..

## మా ప్లాట్లు మాకిచ్చిన
# హైడ్రాకు థాంక్స్

### హైడ్రాకు మద్ధతుగా ర్యాలీలు నిర్వహించిన కాలనీవాసులు

*అప్పటి రోజులు గుర్తుకు వస్తుంటే భయమేస్తోంది. ఆ భయాన్నిపారదోలి.. మా ప్లాట్లు మాకు వచ్చేలా చేసిన హైడ్రాకు ధన్యవాదాలు అంటూ పోచారం మున్సిపాలిటీలోని దివ్యానగర్ లేఔట్‌లోని 2218 మంది ప్లాట్ యజమానులు చెబుతున్నారు. హైడ్రాకు ఎన్నిసార్లు థాంక్స్ చెప్పినా సరిపోదు. అందుకే నేడు కూడా ర్యాలీ నిర్వహించి ధన్యవాదాలు చెబుతున్నామని.. గురువారం ర్యాలీ నిర్వహించిన సందర్భంగా తెలిపారు. వాస్తవానికి రహదారుల ఆక్రమణ, పార్కుల దురాక్రమణను హైడ్రా తొలగించింది. కాని మాకదే పెద్ద మేలు అయ్యింది. అడ్డుగోడలు తొలగడంతో మా ప్లాట్లకు మేము వెళ్లడానికి వీలు కుదిరిందంటూ నాటి పరిస్థితులను గుర్తు చేశారు. హైడ్రా గాని రంగంలోకి దిగకపోతే.. రహదారులు, పార్కులు మాయమై.. తమ ప్లాట్లు ఎక్కడ ఉన్నాయో గుర్తించలేని పరిస్థితి అంటూ హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది జనవరి నెల 25వ తేదీన దాదాపు 200 ఎకరాల్లో 2218 ప్లాట్లుగా విస్తరించిన దివ్య లేఔట్ చుట్టూ 4 కిలోమీటర్ల మేర నిర్మించిన ప్రహరీని హైడ్రా తొలగించింది. అప్పుడు సంబరాలు చేసుకున్నాం.*




➤ మెయిన్‌లో..



- తిమ్మాయి చెరువులో సాయి ప్రియ వెంచర్...?
- ఎఫ్ టీఎల్ పరిధిని నిర్ధారించండి

➤ 4లో..

## శిఖం భూమిని మింగేసిన
# సాయిప్రియ వెంచర్

మహేశ్వరం మండలంలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో అక్రమార్కులు రియల్టర్లు, కబ్జాకోరులు ప్రకృతి సహజ సిద్ధంగా ఉన్న చెరువులను,కుంటలను,వాగులల్లో మట్టి పోసి కబ్జాలకు పాల్పడుతున్నారు.దీనికి నిదర్శనం మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 144 లో తిమ్మాయి చెరువు(తిమ్మాజీ చెరువు)34.05 ఎకరాల శిఖం భూమి ఉంది.అయితే చెరువు పక్కనే ఉన్న 145,148,149 నంబర్లలలో సగ భాగం బఫర్ జోన్ పరిధిలో ఉంది.సాయి ప్రియ వెంచర్ నిర్వాహకులు వెంచర్ నిర్మాణం చేసే క్రమంలో చెరువు శిఖం భూమిలో వెంచర్ నిర్మాణం చేసి శిఖం భూమిని కబ్జా చేశారాన్ని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

మహేశ్వరం, నవంబర్ 6 (జనంసాక్షి) :

## తాండూర్ డెవలప్మెంట్ ఫోరం నాయకులపై కేసులు పెట్టడం హేయమైన చర్య

- కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలి
- లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదు
- రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్



**తాండూరు నవంబర్ 6 (జనంసాక్షి):** తాండూర్ డెవలప్మెంట్ ఫోరం నేతలపై పెట్టిన అక్రమ కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్‌లి డిమాండ్ చేశారు. చేవెళ్ల బస్సు యాక్సిడెంట్ లో తాండూర్ ప్రాంతానికి చెందినవారు మృతి చెందడం బాధాకరమన్నారు .అప్ప జంక్షన్ నుంచి వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. రోడ్డు బాగా లేకపోవడం వల్లే అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా తాండూర్ డెవలప్మెంట్ ఫోరం నేతలు ఆందోళన చేపట్టారన్నారు ప్రభుత్వం వెంటనే రోడ్లు బాగా చేయాలి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వం పై నిరసన చేస్తే అక్రమ కేసు పెట్టడమేంటని..? ఆయన ప్రశ్నించారు. రోడ్డు బాగా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక నిర్ధారణ అయినా ప్రభు త్వం అమాయకుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని మండిపడ్డారు. తాండూర్ విలియమూన్ చౌరస్తా వద్ద చేపట్టిన ధర్నాలో పాల్గొన్న వారిపై కేసు పెట్టడం హేయమైన చర్య.. వెంటనే కేసు వెనక్కి తీసుకోవాలి.. లేదంటే.. పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని శుభప్రద్ పటేల్ హెచ్చరించారు.

## ఉప్పల్ భగాయత్‌లో లక్ష దీపోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్ నవంబర్ 06 (జనంసాక్షి):** కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో లక్ష దీపోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాలనీలవాసులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. భగాయత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కడి కమ్యూనిటీ సెంటర్‌లో బుధవారం భక్తిశ్రద్ధలతో లక్ష దీపోత్సవం సందడిగా సాగింది.ఈ కార్యక్రమంలో మేకల మధుసూదన్ రెడ్డి ,శ్రీనివాస్ రావు ,సుధాకర్ రెడ్డి,దేవరూపాల్లా శ్రీహరి ,సుభాష్ రెడ్డి,మహేష్,వంశీధర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,నరేంద్ర చౌదరి,గణేశ్,నగేష్ గౌడ్, లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,నరేశ్, బాబీ,పాల్గొన్నారు.

## అక్రమంగా కేసులు బనాయించడం సరికాద

### బీఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు



**తాండూరు నవంబర్ 6(జనంసాక్షి):** గుంతల రోడ్డులతో ప్రాణాలు కోల్పోవద్దనే ధర్నా నిర్వహిస్తే అక్రమంగా కేసులు పెట్టడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు పేర్కొన్నారు.గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు ప్రజలు. ప్రభుత్వలు మేల్కొని కళ్ళుతెరిచి రోడ్డులు మరమ్మత్తులు చేయించక ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం తగదన్నారు. శాంతియుత ధర్నాను ప్రశ్నించే గొంతులను అణిచివే యడమే ఈ కేసుల నిదర్శనమా అని ప్రశ్నించారు.తాండూరు ప్రజల ప్రాణాలు పోతుంటే చూస్తూ కూర్చోవాలన్నారు. వెంటనే బనాయించిన అక్రమ కేసులు వెనక్కి తీసుకోవాలన్నారు.మహిళలు , యువకులు, సీనియర్ సిటిజన్స్ ఇలా అన్ని కుల సంఘాలు స్వచందానంగా చేసిన శాంతియుత ధర్నా అన్నారు. తాండూరు బాగుకోసం,తాండూరు ప్రజలకోసం రోడ్ల బాగుకోసం చేసిన ఒక మంచి కార్యక్రమంమే మొన్న జరిగిన ధర్నా అని వివరించారు.భవిష్యత్ లో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగవద్దనే ఉద్దేశించి ఒక ముందడుగు వేసిన తాండూరు ప్రజలపై వెంటనే కేసులు ఉపసంహరించుకోవాలన్నారు.

### చెవెళ్ల బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు

## జామియతె ఉలెమా-ఎ-హింద్ సంతాపంతెలిపింది

- మృతుల వారసులకు ఆర్థిక సహాయం మరియు పిల్లల విద్యా ఖర్చులకు హామీ
- జామియతె ఉలెమా-ఎ-హింద్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి బృందం



**తాండూరు నవంబర్ 6(జనంసాక్షి):** చెవెళ్ల బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు జామియతె ఉలెమా-ఎ-హింద్ సంతాపంతెలిపారు .గురువారం జమియతె ఉలెమా-ఎ-హింద్ వికారాబాద్ జిల్లా ఆద్వర్యంలో ప్రతినిధి బృందం,జిల్లా అధ్యక్షుడు మౌలానా ముహమ్మద్ అబ్దుల్లాహ్ అజ్హర్ ఖాస్మీ నేతృత్వంలో బుధవారం రంగారెడ్డి జిల్లా చెవెళ్లలో జరిగిన ఘోర విషాదకరమైన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి వారసులు మరియు కుటుంబ సభ్యులను కలుసుకుని సంతాపం తెలిపారు.సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఘోరంగా ఢీకొనడంతో తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న విద్యార్థులు, ఉద్యోగులు 24 మంది మృతి చెందగా, 40 మందికి పైగా గాయపడటం గమనార్హం.ఈ విషాదంపై స్పందించి ఈ రోజు, జమియతె ఉలెమా-ఎ-హింద్ ప్రతినిధి బృందం మృతుల కుటుంబాలకు పరామర్శించారు.తాండూరు ఇందిరమ్మ కాలనీకి చెందిన మహ్మద్ ఖలీద్, లక్ష్మీ నారాయణ పూర్‌కు చెందిన జి. శ్రీనివాస్ రెడ్డి, గుటాపూర్‌కు చెందిన చాంద్ పాషా, పెర్కంపల్లి (యాలాల్ మండలం) కు చెందిన పాపయ్య గౌడ్, లకు సంతాపం వ్యక్తం చేసి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మౌలానా ముహమ్మద్ అబ్దుల్లాహ్ అజ్హర్ ఖాస్మి మాట్లాడుతూ ఈ దుఃఖ సమయంలో, జమియతె ఉలెమా-ఎ-హింద్ మృతుల కుటుంబాల దుఃఖాన్ని సమానంగా పంచుకుంటుందని మరియు వికారాబాద్ జిల్లాకు చెందిన జమియతె ఉలెమా-ఎ-హింద్ మృతుల పిల్లల విద్యా ఖర్చులను భరిస్తుందని ప్రకటించారు.వికారాబాద్ జిల్లా అంతటా రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా మరియు చెప్పలేని విధంగా ఉందని తెలిపారు.వీలైనంత త్వరగా నాణ్యమైన రోడ్ల నిర్మాణంపై శ్రద్ధ వహించి, మరిన్ని మానవ ప్రాణాలను కాపాడాలని ఎమ్మెల్యే,ఎంపీ మరియు సీఎం లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధి బృందంలో డాక్టర్ హాఫీజ్ అబ్దుల్ సలాం, (జమియతె ఉలెమా-ఎ-హింద్ వికారాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్),మౌలానా అబ్దుర్రెహ్మాన్ అఖ్తర్ ఖాస్మీ(ప్రధాన ధాన కార్యదర్శి జమియతె ఉలెమా-ఎ-హింద్ వికారాబాద్ జిల్లా) హాఫీజ్ ముహమ్మద్ రయీసుద్దీన్ కార్యదర్శి, మౌలానా సయ్యద్ ఫిరాసత్ అలీ ఖాస్మీ, (పట్టణ విద్యా పర్యవేక్షకులు)మౌలానా ఉమర్ ఫారూక్ హస్సామి (గ్రామీణ విద్యా పర్యవేక్షకులు) మౌలానా ముహమ్మద్ జహూర్ ఖాస్మీ, (జమియతె ఉలెమా-ఎ-హింద్ ఉలేమా బషీరాబాద్ అధ్యక్షుడు) హాఫీజ్ ముజమ్మిల్ పర్వేజ్ (మండల ప్రధాన కార్యదర్శి) మహమ్మద్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## బివిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**తాండూరు నవంబర్ 6(జనంసాక్షి):** తాండూర్ మండలం కరన్ కోట్ రోడ్ లో జరిగిన ఆటో ప్రమాదంలో చంద్రవంచ గ్రామానికి చెందిన చింతల్ కాడి దత్తు అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని చంద్రవంచ గ్రామానికి చెందిన ప్రభు పటేల్ డాక్టర్ సంపత్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియల కొరకై ఆర్థిక సాయం గ్రామ శివాజీ యూత్ ఆధ్వర్యంలో అందించారు,అందుకు మృతిని కుటుంబ సభ్యులు బాలాజీ ఆసుపత్రి అధినేత డాక్టర్ సంపత్ కుమార్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## జగదీష్ కు మెరుగైన వైద్యం అందించాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**తాండూరు నవంబర్ 6(జనంసాక్షి):** తాండూరు మండలం చంద్రవంచ వద్ద ఆటో ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన జగదీష్ ను వికారాబాద్ ఇషా ఆస్పత్రిలో తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. జగదీష్ ఆరోగ్య పరిస్థితిని తండ్రి నరసింహులు, తల్లి యశోద, సోదరుడు ప్రశాంతను అడిగి తెలుసుకొన్నారు.మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు.వికారాబాద్ సీనియర్ నాయకుడు రత్నారెడ్డి ,వెంకట్రెడ్డి , పన్నాల సాయిరెడ్డి,అశోక్, శేఖర్ తదితరులు ఉన్నారు.



## మహాత్మ జ్యోతిరావు బాపూలే బాలుర క్రీడత్సవాలు ప్రారంభం



**శామీర్ పేట్ (జనంసాక్షి):** ప్రారంభమైన హైదరాబాద్ జిల్లా క్రీడోత్సవాలు. మహాత్మ జ్యోతిబాపూలే బాలురుల గురుకుల పాఠశాల శామీర్ పేటలో గురువారం రోజు అండర్ 14, అండర్ 17, అండర్ 19, ఆటలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీసీ గురుకుల జాయింట్ సెక్రెటరీ తిరుపతి, హైదరాబాద్ ఆర్ సి ఓ గౌతమ్ రెడ్డి , స్పోర్ట్స్ డెవలప్ మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక ఎస్సై శశివర్ధన్ రెడ్డి, ఏటీపీ శేఖర్, ఏటీపీ హెప్సిబా, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్, ఆర్గనైజర్ ఫిజికల్ డైరెక్టర్ కె వెంకట్ రెడ్డి, సాయికుమార్, సాయి బాబా, స్పోర్ట్ కమిటీ మెంబర్స్ నరేశ్, టెండూల్కర్, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, నవంబర్ 06 (జనంసాక్షి):** హయత్‌నగర్ డివిజన్ లోని శారద నగర్ సంక్షేమ సంఘం భవనం లో శారద నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కళ్లెం నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీ లు, బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని, ఇటువంటి నేరాల నుంచి రక్షణ పొందేందుకు సైబర్ అవగాహన చాలా అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ విభాగం ప్రతినిధులు ఏసీపీ లు హరికృష్ణ, శివ శంకర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నరేష్ కుమార్, కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు, యువత, మహిళలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన పట్లోళ్లకు రాజకీయ సమాధి తప్పదు

## చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే



**చేవెళ్ల, నవంబర్ 06 (జనంసాక్షి):** చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ సమాధి తప్పదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. బిజెపి నాయకులతో కలిసి చేవెళ్లలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఏకవచనంతో బీఆర్ఎస్ నేత కార్తీక్ రెడ్డి సంభోదించడం పట్ల మండిపడ్డారు. జాతీయ రహదారి నిర్మాణం పై ఎంపీ కెవిఆర్ మాటలను వక్రీకరించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. వార్డు మెంబెర్ సైతం గెలవని కార్తీక్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డినీ విమర్శించే అర్హత లేదన్నారు. ఈ బీజపూర్ రోడ్డు తెచ్చిందే చేవెళ్ల కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కార్తిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. దశాబ్దాల కాలంగా చేవెళ్లను మీ కుటుంబం పరిపాలించిందని, కానీ అభివృద్ధి మాత్రం చేయలేదని కె.ఎస్.రత్నం అన్నారు. నేటికీ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేవని, ప్రాణహిత చేవెళ్ల ఏమైందంటూ ప్రశ్నించారు. ప్రాజెక్టు మొబిలైజేషన్ పేరుతో రూ.800 కోట్లు దిగమింగారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసిన మీరు చేసిన అభివృద్ధి శూన్యమని చెప్పారు. పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్ కు సిగ్గు లేదని, ఇప్పటివరకు చేసేందేమీ లేదన్నారు. పూడూరులో నేవీ రాడార్, హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణానికి రూ.వేలకోట్లు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారని వెల్లడించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య ట్రిపుల్ వన్ జీవో ఎత్తివేయిస్తానని, చేవెళ్ల అభివృద్ధి చేయిస్తా అంటూ పార్టీలు మారారన్నారు. మరి జీవో ఎత్తి వేయించాడా, చేవెళ్ల అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎంపీ కెవిఆర్ ను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి యువ నాయకులు డా.మల్గారి వైభవ్ రెడ్డి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంజనేయులు గౌడ్, గోటూరి శంకర్ గౌడ్, వెంకట్రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి వాసుదేవ్, కన్నా గాలయ్య, అభిషేక్ రెడ్డి, అశోక్, కర్ణాకర్, సుధాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.

## అవేర్ మాధవన్ జీ హాస్పటల్లో నార్మల్ డెలివరీలు



**మహేశ్వరం,నవంబర్6(జనంసాక్షి):** మహేశ్వరం మండలంలోని అవేర్ మాధవన్ జీ హాస్పటల్ వైద్యులు నార్మల్ డెలివరీలు చేస్తున్నారు. గురువారం తుక్కుగూడకు చెందిన రీనాకు అవేర్ మాధవన్ జీ హాస్పటల్ డాక్టర్లు నార్మల్ డెలివరీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ...మొదటి ప్రసవం సీజేరియన్ విధానంలో జరిగితే తర్వాత ప్రసవాలు కూడా అదే విధంగా చేయాల్సి వస్తుందన్నారు. అవేర్ మాధవన్ జీ హాస్పటల్లో తన ఆధ్వర్యంలో తొమ్మిది ప్రసవాలు సిజేరియన్ అవసరం లేకుండానే నార్మల్ డెలివరీలు చేశామన్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తున్నారు. మాధవన్ జీ హాస్పటల్ డాక్టర్లు నార్మల్ డెలివరీ చేసినందుకు పేషెంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ నవంబర్ 06 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా రెహమత్ నగర్ డివిజన్ లో డోర్ టూ డోర్ ప్రచారం పాల్గొన్న మంత్రి .డోర్ టూ డోర్ ప్రచారంలో ఆప్యాయంగా పలకరిస్తూ ,ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసిన రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్కొకరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని మహిళలకు ,వృద్ధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియా కాంగ్రెస్ నాయకులు భవాని శంకర్ , జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ చిల్కా మధుసూదన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు ఎందుకు



**నవాబుపేట్ నవంబర్ 6 (జనంసాక్షి):** నవాబుపేట్ మండల లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్లో వెల్లకుండా మాజీ ఉపసర్పంచ్ మానస ప్రకాష్,ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో నవాబుపేట్ మార్కెట్ డైరెక్టర్ ర్లు లింగం, మహమ్మద్ ఖాదీర్ నావబుపేట్ మండల కాంగ్రెస్ యూత్ నాయకులు మరియు ఎల్లకొండ గ్రామ మాజి ఉప సర్పంచ్ మానస ప్రకాష్ పాల్గొన్నారు. స్థానికా శాసనసభ్యులు కాలే యాదన్న పై వస్తున్నా వార్తలు ముమ్మాటికీ ప్రతిపక్ష ల కుట్ర అని అన్నారు బిజెపి మండలం బిజెపిలోని రోడ్ల గురించి ధర్నా చేస్తున్నారు కానీ వాళ్ళ ప్రభుత్వం కేంద్రం లో ఉన్నది అని మరిచిపోయారు కనీసం కేంద్రం చోరువతో మండలం లో ఎన్ని పనులు చేసారు కనీసం జ్ఞానం లేకుండా ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు చెయ్యడానికి వీళ్లకు నోరు ఎలా వస్తుందో అర్థం కావడం లేదు బంగారి మైసమ్మ నుంచి మైతబఖాన్ గూడా వరకు రోడ్డు గురించి గతం లోనే ఫండ్స్ ప్రభుత్వం నుంచి తోసుకొచ్చి సంగతి అందరికి తెలుసు వర్క్ మధ్యలో పెండింగ్ అయింది ఉంది త్వరలో పని పూర్తి చేస్తారు అలాగే బస్సు ప్రమాదం గురించి మాట్లాడుతున్నారు మొదట ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లారు ఆ అతర్వాత హాస్పిటల్ కు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో ప్రభుత్వ వీప్ మహేందర్ రెడ్డి తో స్థితి గతులు తెలుసుకొని వరి కి మెరుగైన చికిత్స కోసం హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించడం జరిగింది కొంతమంది కావాలని దీని రాజకీయం చేస్తున్నారు ఎవరు ఎన్ని అబద్ధల ప్రచారాలు చేసినా యాదన్న అంటే చేవెళ్ల ప్రజలకు తెలుసు చేవెళ్ల నియోజకవర్గం లోని మహా గొప్ప మహారాజు కాలే యాదన్నని అని ఆయన అన్నారు.

## మర్పల్లి బుదేరా బస్సు సౌకర్యాన్ని కలిపించండి



**మర్పల్లి నవంబర్ 06 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు రోజులకే రాష్ట్రం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించింది. ఈ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారు. కానీ కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మర్పల్లి మండల కేంద్రంకు 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎన్ హెచ్ 65 కి ఒక్క బస్సు కూడా లేకపోవడంతో మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తే 50 నుంచి 60 రూపాయలు ఒకరికి చొప్పున తీసుకుంటున్నారు. బుదేరా వెళ్తే అటు నుండి హైదరాబాద్, సంగారెడ్డి సదాశివపేట, జహీరాబాద్, కర్ణాటకలోని బీదర్, తదితర పట్టణాలకు వెళ్లే సదుపాయం ఉంది. బస సౌకర్యాన్ని కల్పిస్తే ఇటు జహీరాబాద్ బీదర్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వెళ్లి చదువుకునేందుకు విద్యార్థులకు ఇటు ఉద్యోగం చేసే వారికి ఎంతగానో ఉపయోగపడు తుంది. మండలంలోని చాలా గ్రామాలు ప్రతిరోజు బుదేరా నుండి ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. అధికారులు నాయకులు స్పందించి బుదేరా మర్పల్లి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎంఈవో కస్నా నాయక్‌కు నంది అవార్డు



**మహేశ్వరం,నవంబర్6(జనంసాక్షి):** మహేశ్వరం ఎంఈవో కస్నా నాయక్ కు హైదరాబాద్ లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్డులో సిటీ సాంస్కృతిక ఆడిటోరియం లో బుధవారం రాత్రి నంది అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో కస్నా నాయక్ మాట్లాడుతూ...తనకు నంది అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.

## మాదాపూర్ పరిధిలో సైబర్ జాగరూక్తా దివస్



**శేరిలింగంపల్లి, నవంబర్ 06 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాలమేరకు గురువారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 'సైబర్ జాగరూక్తాదివస్' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మాదాపూర్ జోన్ పోలీస్ అధికారుల సౌజన్యంతో మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం ఆరు ప్రాంతాలలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముందుగా ఉదయం దుర్గం చెరువు వాకింగ్ ఏరియాలో వాకర్స్‌తో సమావేశమై వారికి వివిధ రకాల సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఆ తరువాత హైటెక్స్‌లోని నాగ్ లో కన్స్ట్రక్షన్స్ వద్ద విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం డబ్ల్యూ 3 గ్లోబల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో, తదనంతరం ఎస్ యూనివర్సిటీలో, చివరగా చైతన్య ఐఐటీ క్యాంపస్ ఉమెన్స్ కాలేజ్ లోసైతం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానంగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్స్, డేటింగ్ యాప్ మోసాలు, ట్రేడింగ్ అండ్ జాబ్ అడ్వర్టైజ్‌మెంట్ ఫ్రాడ్స్, రెంటల్ ఫ్రాడ్స్, మ్యాట్రిమోనీ, ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఫ్రాడ్స్, డిజిటల్ ఫిషింగ్ మోసాలు మొదలైన వాటిపై మాదాపూర్ జోన్ ప్రజలకు అవగాహన కల్పించినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం ఆరు సమావేశాలను నిర్వహించగా దాదాపు 2 వేలమంది వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలను మాదాపూర్ డిసిపి రితిరాజ్ ఆదేశాలమేరకు నిర్వహించినట్లు తెలుస్తుండగా మాదాపూర్ డివిజన్ ఏసిపి శ్రీధర్, మాదాపూర్ ఎస్హెచ్ఓ కృష్ణమోహన్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ విజయ్, మాదాపూర్ ఎస్ఐ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 4 కోట్ల విలువ చేసే భూమిని వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేసిన కోదండరెడ్డి



**యాచారం, నవంబర్ 6 (జనంసాక్షి):** ఇచ్చిన మాట ప్రకారం తన సొంత భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేశారు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. ఈరోజు ఇబ్రహీం పట్నం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాల యంలో అధికారికంగా వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేశారు. రెండు నెలల క్రితమే తన సొంత గ్రామం ఐనా యాచారం గ్రామంలోని 4 కోట్ల విలువ చేసే 2 వేల గజాల స్థలాన్ని, అందులో వున్న భవనాన్ని వ్యవసాయశాఖకు రాసివ్వనున్నట్లు ప్రకటించారు. యాచారం మండ లంలోని రైతులు పండించే ఉత్పత్తుల నిల్వ, ఇతర వ్యవసాయ పరిక రాలు, పనిముట్లు పెట్టుకోడానికి ఎంతో ఉపయోగకరంగా వుంది. ఇక శాశ్వతంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలంటే ప్రభుత్వానికి రాసిస్తే బాగుంటదనే ఆలోచనతో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలోనే ఈ విషయాన్ని స్వ యంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి వివరించారు. ఐతే దానికి సంబందించిన అధికారికంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ రోజు ముగిసింది. ఇబ్రహీం పట్నం సబ్ రిజిస్టర్ హర్షన్ ఆధ్వ ర్యంలో రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ప్రక్రియలో వ్యవసాయ శాఖ తరు పున రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉషా, ఏడీఏ సుజాత, ఏవో రవినాథ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

### మండల విద్యాధికారి అంజిలయ్య



**మర్పల్లి నవంబర్ 6(జనంసాక్షి):** ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి అంజిలయ్య అన్నారు. గురువారం మర్పల్లి మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ కొత్లా పూర్ పాఠశాలను ఆయన సందర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఎఫ్ ఎల్ ఎన్ వర్క్ బుక్ లను పరిశీలించి పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలను, ఎఫ్ ఎల్ ఎన్ వర్క్ బుక్ లను సమాంతరంగా విద్యార్థులకు బోధన అభ్యసన ప్రక్రియ నిర్వహించాలన్నారు. అదేవి ధంగా కొంతమంది విద్యార్థులను చదివించడం జరిగింది మరియు ఉపాధ్యా యులను ఉద్దేశించి ప్రతి విద్యార్థిని ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది.

## ఈఎస్ సీఐలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు

### కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు



**ఖైరతాబాద్, నవంబర్ 06 (జనంసాక్షి) :** గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఈఎస్ సీఐ) ఉత్తరం వైపు వున్న గేట్ దగ్గర 31 పాయింట్లతో కూడిన ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఇందుకోసం రిల యన్స్ జియో మొబిలిటీతో గురువారం ఒప్పం దం చేసుకున్నట్లు కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వ ర్ రావు తెలిపారు. కార్లకు సంబంధిచిన పాయిం ట్లు 30 ఉంటే, ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించిన పాయింట్ ఒకటితో మొత్తం 31 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ పాయింట్లు వుంటాయని, ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే మొద లు అతాయన్నారు. ఎస్కీ రిలయన్స్ బిపి ఈవి ఛార్జింగ్ స్టేషన్ పేరుతో ఈ ఔట్ లెట్ ఏర్పాటుచేస్తున్నట్లు రామేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమా వేశంలో కాలేజ్ చీఫ్ ఎస్.లక్ష్మికాంత రావు, డిప్యూటి చీఫ్ డాక్టర్ పి.రాజారావుతో పాటుగా రిలయన్స్ కంపెనీ పక్షాన కంపనీ సదరన్ రీజనల్ మేనేజర్ నవీన్, సీనియర్ మేనేజర్ సిద్ధార్థ పాల్గొన్నారు.

## ముదిరాజ్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ ఇంటర్నల్ లైన్స్ నిర్మాణానికి ప్రణాళిక చేసిన

### కళ్లెం నవ జీవన్ రెడ్డి

**హయత్ నగర్, నవంబర్ 06 (జనంసాక్షి):** హయత్‌నగర్ డివిజన్ లోని ముదిరాజ్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి భూగర్భ డ్రైనేజ్ ఇంటర్నల్ లైన్స్ నిర్మాణానికి సంబంధించిన లెవెల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ కాలనీ ఏర్పడి చాలా సంవత్సరాలు గడిచినా భూగర్భ డ్రైనేజ్ సదుపాయం లేకపోవడం వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే డ్రైనేజ్ పైప్ లైన్ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో జలమండలి మేనేజర్ వాహిని, సూపర్వైజర్ బాలు, ముదిరాజ్ కాలనీ యువజన సంఘం అధ్యక్షులు మధు, శ్రీనివాస్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



## శిఖం భూమిని మింగేసిన సాయిప్రియ వెంచర్...!

- తిమ్మాయి చెరువులో సాయి ప్రియ వెంచర్...?
- ఎఫ్ టీఎల్ పరిధిని నిర్ధారించండి

**మహేశ్వరం,నవంబర్ 6 (జనంసాక్షి):** మహేశ్వరం మండలంలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో అక్రమార్కులు రియల్టర్లు, కబ్జాకోరులు ప్రకృతి సహజ సిద్ధంగా ఉన్న చెరువులను,కుంటలను,వాగులల్లో మట్టి పోసి కబ్జాలకు పాల్పడుతున్నారు.దీనికి నిదర్శనం మహేశ్వరం మండలం తుమ్మ లూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 144 లో తిమ్మాయి చెరువు (తిమ్మాజీ చెరువు)34.05 ఎకరాల శిఖం భూమి ఉంది.అయితే చెరువు పక్కనే ఉన్న 145,148,149 నంబర్లలలో సగ భాగం బఫర్ జోన్ పరిధి లో ఉంది.సాయి ప్రియ వెంచర్ నిర్వాహకులు వెంచర్ నిర్మాణం చేసే క్రమంలో చెరువు శిఖం భూమిలో వెంచర్ నిర్మాణం చేసి శిఖం భూమిని కబ్జా చేశారాన్ని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.చెరువులోనే వెంచర్ ప్రహరీ గోడ నిర్మించారు. రెవిన్యూ రికార్డుల ప్రకారం తిమ్మాయి చెరువు మొత్తం విస్తీర్ణం 34.05 ఎకరాలు.ప్రస్తుతం తిమ్మాయి చెరువు విస్తీర్ణం ఎంత ఉందో అర్థం కావడం లేదని గ్రామస్థులు తెలుపుతున్నారు.తిమ్మాయి చెరువు ఎఫ్ టిఎల్ పరిధిని నిర్ధారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**- ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువుల వైపు చూడాలి...**

మహేశ్వరం మండలంలోని మహేశ్వరం,సిరిగిరిపురం, తుమ్మలూరు, మం ఖాల్,నాగారం, సుభాన్ పూర్,ఘట్టుపల్లి, రామచంద్రగూడ, పెండ్యాల,



మన్సాన్ పల్లి,కోళ్ల పడకల్,దుబ్బచర్ల,అమీర్ పేట్, డబిల్ గూడ, గొల్లూరు, మాణిక్యమ్మ గూడ గ్రామంలో చెరువులు, కుంటలు,వాగులు కబ్జాలకు గురవుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్నరాన్ని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇటీవల కురిసిన వర్షానికి వెంచర్లలలో నీరు నిల్వ ఉంది.వెంచర్లను చూస్తే చెరువులలాగా కనిపిస్తున్నాయి.వెంచర్లో సగం ప్లాట్లు నీటిలో మునిగిపోయ్యాయి.ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు మండలంలో ఉన్న చెరువుల వైపు దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**- తిమ్మాయి చెరువు ఎఫ్ టీఎల్ పరిధిని నిర్ధారించండి**

తుమ్మలూరు గ్రామంలో ఉన్న తిమ్మాయిచెరువు శిఖం భూమి మొత్తం విస్తీర్ణం,ఎఫ్ టీఎల్ పరిధిని నిర్ధారించి ,చెరువు చుట్టూ హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని తుమ్మలూరు గ్రామస్థులు పేర్కొంటున్నారు.

## బైకు అదుపు తప్పి ఒక వ్యక్తి మృతి..!!



**నవాబుపేట నవంబర్ 6 (జనంసాక్షి):** నవాబుపేట్ మండల పరిధిలోని కేశవపల్లి తాండ దగ్గర చిట్టిగిద్ద గ్రామానికి చెందిన డప్పు ఆనందం గురు వారం వికారాబాద్ వెళ్లి తిరిగి సొంత గ్రామనికి తిరిగి వస్తుండగా కేశవ్పల్లి తండా మాలుపు దగ్గర బైకు అదుపుతప్పి రోడ్డు పక్కన కాలువలోపడి మృతి చెంది నారు. నవాబ్ పేట మండలం చిటిగిద్ద గ్రామానికి చెందిన డప్పు ఆనందం వయసు 52 సంవత్సరాలు గురువారంవికారాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగాకేశవ్ పల్లి తండా సమీపం లో రోడ్డుపై బైకు అదుపుతప్పి రోడ్డు పక్కన బోర్ల పడిపోయి నారు.రోడ్డుపై వెళ్తున్న ప్రజలు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా చిట్టి గిద్ద గ్రామానికి చెందిన డప్పు ఆనందంగా గుర్తించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా చిటిగిద్ద గ్రామా నికి చెందిన ఆనందం ను గుర్తించారు. భార్య లావణ్య పోలీసులకు ఫిర్యా దు చేశారు. వెంటనే నవాబ్పేట్ ఎస్సై పుండ్లిక్ పోలీసులు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా చేసి పోస్టుమార్టం ఎస్సై మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మర్పల్లి సిఎస్‌సిలో అంబులెన్స్ కరువు




**మర్పల్లి నవంబర్ 6(జనంసాక్షి):** ప్రమాదాలకు గురైన బాధితులకును ప్రాణాపాయ స్థితిలో అత్యవసర సేవలు అందించేందుకు 108 అంబులె న్స్ లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మర్పల్లి మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆసుపత్రి ఉంది. ఆసుపత్రికి ప్రతిరోజు 300కు పైగా ఓపి పేషెంట్లు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తుంటారు. ప్రతిరోజు 25 మందికిపైగా అడ్మిషన్ చేసుకొని చికిత్సలు చేస్తున్నారు. రోగులకు అత్యవసర సమయంలో జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసినప్పుడు 108 కాల్ చేస్తే అది సమయానికి రాక వైద్యం ఆలస్య ం అవుతుంది. అలా కాదని ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి అడిగినంత ఇచ్చి వెళుతున్నారు. కొందరు రోగులకు ఆ స్తోమత లేక 108 వచ్చే వరకు వేచి చూస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానికంగా 108 అంబు లెన్స్ ను ఏర్పాటు చేసినట్లయితే ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల ను బతికించేందుకు ఉపయోగపడుతుందని చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో 108 అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని మండలంలోని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకై విస్తృత ప్రచారం



**రాజేంద్రనగర్, నవంబర్6(జనంసాక్షి):** జూబిలీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం మణికొండ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ పర్యవేక్షణలో బుధవారం ఇంటింటికీ ప్రచారం జరిగిం ది. బూత్ 29 నందు వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్, సీనియర్ నాయకులు కుంబగళ్ళ ధనరాజ్, అందె లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్, కిరణ్,బూత్ 25 నందు మల్లికార్జున్, రవికుమార్, ఫయాజ్, విగ్నేష్, ముషీరాబాద్ నాయకులు ఎస్టీ ప్రేమ్, బి. కిరణ్ కుమార్, మణికొండ జనరల్ సెక్రటరీ గుట్టమీది నరేందర్, యాలాల కిరణ్, ఎం. బాబురావు బూత్ 26 లో వాసవి, పుష్ప, రాధిక, అశోక్, ముషీరాబాద్ జ్యోతి ప్రభుస, మణికొండ నుండి సుమనళిని, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ప్రాంత వాసులకి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి అప్పగించాలి

- వెనుకబడిన వికారాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలిపించుకునే బాధ్యత -వికారాబాద్ నాయకులకే ఉంది
- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి



**మోమిన్ పేట నవంబర్ 5(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా ప్రా ంత వాసులకి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కేటాయించాలని వెనుక బడిన వికారాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి పేర్కొ న్నారు గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెనుకబడినది ప్రాంతంలో గత పది సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిపోయిందని మొన్నటి ఎన్నికల్లో వికారాబాద్ ప్రాంత నాయకులు సామరస్యంగా పనిచేసే పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేశారని త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో జిల్లాలోని అన్ని జెడ్పిటిసి స్థానాలు ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకునేందుకు వికారాబాద్ ప్రాంత వాసులు కీలకమని ఆయన అన్నారు జిల్లా వికారాబాద్ జిల్లా కేంద్రంలో సమర్థులైన నాయకులు ఉన్నందున పార్టీ అధ్యక్ష పదవి వికారాబాద్ నియో జకవర్గ నాయకులకే కేటాయిస్తే బావుంటుందని ఆయన అధిష్టాన వర్గాన్ని సూచించారు ఒకవేళ వేరే ప్రాంతాల వారికి ఇస్తే కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం ఖాయమన్నారు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకే ప్రజా సమస్యలు పరిష్కరించడంలో స్థానిక నాయ కులు ముందుండి కార్యకర్తలకు అండగా ఉంటున్నారని ఆయన అన్నారు.

# తాళ్లపాక అన్నమాచార్య సంగీత మహోత్సవం

**'తందనాన - అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీలు 2025'**

**దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు 12 దేశాల నుంచి ం**

**700 పైగా ఎంట్రీలు**

**డిసెంబర్ 20న అన్నమయ్యపురంలో గ్రాండ్ ఫినాలే**



**హైదరాబాద్, నవంబర్ 06 (జనంసాక్షి) :** తాళ్లపాక అన్నమాచార్య సంగీత వైభవాన్ని గుర్తు చేసే లక్ష్యంతో 'తందనాన – అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీలు 2025' గ్రాండ్ ఫినాలే డిసెంబర్ 20వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ దగ్గర ఎన్‌ఏసీ రోడ్డులో ఉన్న అన్నమయ్యపురంలో నిర్వహించనున్నట్లు అన్నమాచార్య భావన వాహిని వ్యవస్థాపక అధ్యక్షురాలు పద్మశ్రీ డాక్టర్ శోభా రాజు తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు హైటెక్ సిటీలో ఉన్న సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమాచార్య భావన వాహిని 1983 నుంచి స్వచ్ఛందంగా సేవ చేస్తుందన్నారు. భక్తి సంగీతం ద్వారా భావ కాలుష్యాన్ని నివారించడం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. తానా తమవంతు సహకారం అందిస్తుందన్నారు. 'తందనాన' ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రాచుర్యం పొందాలన్నది తన అభిమతం అన్నారు. ప్రజలందరూ ఆధ్యాత్మిక జీవితం గడపాలన్నారు. అందుకు అన్నమాచార్య సంకీర్తనలకు మించినవి లేవన్నారు. భగవంతుడు అంటే ఒక విగ్రహం మాత్రమే కాదని, ఈ విశ్వంలో అణువణువు వ్యాపించిన చైతన్య శక్తిగా ఆయన తెలిపారన్నారు. ఈ సంకీర్తన పోటీలకు తందనాన అని నామకరణం చేయడానికి.. ఈ పాట మొదటి నుంచి పాడుతున్నానని తెలిపారు. మొదటిసారి తిరుమల తిరుపతి దేవస్థానం కళాకారిణిగా 1978లో ఈ పాట పాడానన్నారు. అప్పట్లో శాస్త్రీయ సంగీత విద్వాంసులు ఈ సంకీర్తనలు పాడితే అగౌరవంగా భావించేవారన్నారు. ఇప్పుడు అందరూ పాడుతున్నారని తెలిపారు. ఈ పాటలను ప్రపంచవ్యాప్తం చేస్తానని ఇరవై ఏళ్ల క్రితం స్వామికి మాటిచ్చానని, ఇప్పుడు కార్యరూపం దాల్చుతే ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కేవలం పాట మాత్రమే కాదని, అందులో భావాన్ని ఆచరించాలని కోరారు. అన్నమాచార్య సంకీర్తనలు ఎప్పటికీ పవిత్ర గంగానదిలా సాగుతూ ఉండాలన్నారు. యువత అన్నమాచార్య కీర్తనలు పాడి, వాటిలో తత్వాన్ని ఆకళింపు చేసుకొని అనుసరించే విధంగా ఆలోచన చేయాలన్నారు.

# ప్లాటినం లవ్ బ్యాండ్స్‌తో శాశ్వతం చేసుకోండి

### వివాహ సీజన్‌లో ప్లాటినం కొత్త కలెక్షన్ ఆవిష్కరణ



**హైదరాబాద్, నవంబర్ 06 (జనంసాక్షి) :** 'ప్రేమ' ఇది మాటలకందని ఒక అనుభూతి. అది తల్లిదండ్రుల మీద కావచ్చు, అన్నదమ్ముల మీద కావచ్చు, అక్కచెల్లెళ్ళ మీద కావచ్చు అది ఒక తీయని భావన. జంటల మధ్య ఉన్న ప్రేమను ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఎందుకంటే, వీళ్ల మధ్య ఉన్న ప్రేమకు మాటలుండవు. వాళ్ల మనస్సులు మాత్రమే మాట్లాడతాయి. ఆ నిశ్శబ్ద భావాలను చెరగని గుర్తుగా 'ప్లాటినం'తో చేసుకోవచ్చు. ప్లాటినం లవ్ బ్యాండ్స్ కొత్త కలెక్షన్ రూపొందించింది. ఇవి కేవలం ఉంగరాలు మాత్రమే కాదు. ఇద్దరి హృదయాల భాష. బయట ప్రపంచానికి అర్థం కాకపోయినా, ఇద్దరికే అర్థమయ్యే ప్రత్యేక కథలకు ప్రతీక. ఈ కలెక్షన్ ప్రేమలోని ఆ మౌన సంకేతాల నుంచి స్ఫూర్తి పొందింది. మాటల కంటే నిశ్శబ్దం ఎక్కువగా మాట్లాడే ఆ క్షణాలు, కళ్ళలో పలికే భావాలు, ప్రతి డిజైన్‌లో ఆ మౌనమైన అనుబంధం కనిపిస్తుంది. ఎంత మాటలు లేకపోయినా అర్థం అయ్యే ప్రేమకు ఈ ఉంగరాలు ఒక అందమైన ప్రతీక. 95 శాతం శుద్ధమైన ప్లాటినంతో తయారు చేసిన ఈ లవ్ బ్యాండ్స్ ప్రేమలోని అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం. ఈ లోహం ఎంత దృఢంగా కాలానికి అందని స్వభావంతో ఉందో మీ బంధం కూడా అంతే మన్నికైనదని ఇవి చెబుతాయి. రెండు మార్గాలు ఒకటిగా మారే జీవనయాత్రను సూచించే ఎంట్వైన్‌డ్ మోటిఫ్స్ నుంచి ప్రతి ప్రేమలో ఉండే భిన్న భావాలు, అయినా వాటిలోని సమతుల్యయను చూపించే డ్యుయల్–టోన్ డిజైన్స్ వరకు ప్లాటినం లవ్ బ్యాండ్స్ కళాత్మకతను, భావోద్వేగాన్ని అందంగా అందిస్తుంది.

# ఇన్‌ఫ్లూయెన్సర్లూ.. పారాహుషార్..!



నేటి సమాజం ఆధునికపోకడలో వేగంగా దూసుకపోతుంది, ఏది మంచి ఏది చెడ్డది అనే తెలియని స్థితిలలో సమాజం వెళ్ళిపోతుంది, నిజామా అబ్బదమా అనేది గ్రహించడంతో విఫలం అవుతున్నారు, ఆశకు అత్యాశకు తేడా తెలియని ఆలోచనలలో చాలామంది ఉంటున్నారు, ఎవ్వరికి వాళ్ళు మేము గుర్తింపు పొందాలి, అందరి కన్నా నేనే గొప్పగా ఉండాలి అనే పోకడతో ఎవ్వరికి వాళ్ళు ఆలోచిస్తూ సాగుతున్నారు, అందులో కూరుకుపోయి జీవితాలను కోల్పోతున్నారు, అందులో భాగంగానే బెట్టింగ్ లో డబ్బులను కోల్పోయి సర్వసవం కోపోయినవాళ్లు ఉన్నారు, బలవర్మరణాలు తీసుకున్నవాళ్ళు ఉన్నారు, కారణం ఒక్కటే బెట్టింగ్ కి ప్రమోషన్స్ చేసినవాళ్ళే ఈ అనర్థాలకు కారణం, బెట్టింగ్ అప్స్ ప్రమోషన్ చేయడానికి కోట్లరూపాయలు రెమ్యూనరేషన్ తీసుకోని బెట్టింగ్ అప్స్ కి ప్రమోషన్స్ చేశారు, ఈ బెట్టింగ్ కు ప్రమోషన్స్ చేయడం వలన ఆకర్షణలకు లోనై బలైనవాళ్లు ఎందరో ఉన్నారు. ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకునే సమయానికి ఎవ్వరికి వాళ్ళు మాకు తెలియకుండా చేశాము అని అనేస్తున్నారు. ఆ కోవలోకే వెళ్తున్నారు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు అంటే సోషల్ మీడియాలో తమ విశ్వసనీయత మరియు అధిక సంఖ్యలో అనుచరుల ద్వారా ప్రజలను ప్రభావితం చేయగల వ్యక్తులు, రకరకాల కంటెంట్స్ సృష్టించి సమాజానికి చేరవేస్తుంటారు, కానీ వాళ్ళు ప్రచారం చేసే ప్రకటనల విషయాలలో నిజం ఉందా లేదా, ప్రమోట్ చేసే వస్తువు నాణ్యమైనదా లేదా, ఎదుటివారు చెప్తున్నది నిజామా అబ్బదమా అనేది గ్రహించడం లేదు. వేలలో, లక్షలలో ఫాల్లోవర్లు ఉన్నారు, వేలలో లైక్స్ , కామెంట్స్ చేసేవాళ్ళు ఉన్నారని, వేలలో, లక్షలలో రెమ్యూనరేషన్ తీసుకోని ప్రచార కర్తగా ఉంటూ ప్రచారం చేస్తున్నారు. నిజంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు చెప్పింది నిజమే ఉండొచ్చు అని నమ్మి ఆ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు చెప్పినట్టు ఫాలో అవుతున్నారు. మరి నష్టం వస్తే మీ మాట నమ్మి నష్టపోయినవాళ్లకు ఎవరు సమాధానం చెప్తారు, యు ట్యూబర్ చెప్పినట్టు విని నష్టపోయినవాళ్లు ఎవరైనా కోర్టు మెట్లు, పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కితే ఏమిటి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు పరిస్థితి, ఇదే సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ని మరో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు వాళ్ళ కంటెంట్ గా వాడుకునే అవకాశం ఉంటుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు మీరు సాధించున్న పేరు, విజయం నష్టపోకుండా జాగ్రత్తలు వహించండి, మీరు చేసే కంటెంట్ ఏదైనా సరే పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే ప్రమోషన్స్ చేయండి. మీరే కంటెంట్ కాకుండా ఉండండి. మిమ్మల్ని నమ్మి మీ మాటకు గౌరవం ఇచ్చే ప్రతి ఒక్క పాలోవర్ కు జవాబుదారిగా ఉండండి. యు ట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్లు గా మీరు అన్ని తెలుసుకోకుండా ప్రచారం చేసి, నష్టం వచ్చాక నాకు ఏమి తెలియదు అని అనకుండా ఉండేలా చూసుకోండి. మీరు కష్టపడి సాధించుకున్న విజయాన్ని నిరంతరం అప్రమతంగా ఉంటూ విజయాన్ని కాపాడుకోండి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లుగా మీరు మంచిని ప్రమోట్ చేయండి, సమాజానికి జాగ్రత్తలు తెలియజేయండి, సమాజంలో మీకు ఉన్న గుర్తింపుని మరింత పెంచుకోండి.

జనంసాక్షి



**డాక్టర్ వై.సంజీవ కుమార్,**
**ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**
**9393613555, 9493613555**



# జూబ్లీహిల్స్‌లో ఇంటింటికీ కొండా సురేఖ ప్రచారం



**హైదరాబాద్, నవంబర్ 7 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని యూసఫ్ గూడ వెంకటగిరిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ.. వం వి ా ళా ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్ష యాదవ్, మంత్రి ప్రభాకర్ పొన్నం ప్రభాకర్ సతీమణి మంజూల, వాకిటి శ్రీహరి సతీమణి లలిత, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతరెడ్డి, పాలకుర్తి సీనియర్ నాయకురాలు ఝున్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్‌కు మద్దతుగా డిప్యూటీ మేయర్ ప్రచారం



**హైదరాబాద్, నవంబర్ 6 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా యూసుఫ్‌గూడా పరిధిలోని వెంకటగిరి డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్ష యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, సహచర కార్పొరేటర్లు, మహిళా చైర్మన్లు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఆహ్వానిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి మద్దతు తెలపాలని కోరారు.

